
ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



ఐదేళ్లలో మామిడి రైతులకు ఎంతిచ్చావ్ జగన్?

గతేడాది రూ.29 ఇచ్చింది నువ్వా.. ఫ్యాక్టరీలా?

- గతేడాది 1.7 లక్షల టన్నుల దిగుబడితో డిమాండ్
- ఈసారి 5 లక్షల టన్నుల దిగుబడితో ధరల పతనం



బంగారుపాళ్యం మార్కెట్ యార్డు వద్ద బుధవారం జగన్ మెప్పు కోసం రోడ్డుపై వైసీపీ శ్రేణులు పారబోసిన మామిడి కాయలు

చిత్తూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రైతుల పక్షాన తాము నిలబడుతున్నామని, చంద్రబాబు ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రకటించడం, శుక్రవారం సాక్షి ప్రధాన పత్రికలో ఆయన కొన్ని ప్రశ్నల్ని అడగడంపై జిల్లా రైతుల్లో చర్చ నడుస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం అడక్కముందే రైతులకు రూ.4 సబ్సిడీ ఇచ్చి ఆదుకుంటుంటే, ఐదేళ్లలో ఏనాడూ నయా పైసా ఇవ్వని జగన్ అబద్ధాలను వల్లె వేయడంపై అన్నదాతల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.జగన్ పలుకుల్లో వాస్తవాల గురించి చర్చించుకుంటే..

జగన్: ఏటా మే 10-15 మధ్య తెరవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలు ఈ ఏడాది ఎందుకు ఆలస్యంగా తెరిచారు?

వాస్తవం: ఈసారి వర్షాలు అధికంగా పడడంతోకాయలు ఆలస్యంగా పక్వానికి వచ్చాయి. పక్వానికి రాని కాయల్లో తియ్యదనం ఉండదు. తియ్యదనం లేకుండా ఫ్యాక్టరీలు కొనుగోలు చేయవు. అందుకే జిల్లాలోని ఫ్యాక్టరీలు పక్వానికి వచ్చాక జూన్‌లో తెరచుకున్నాయి.

జగన్: మీ గల్లా ఫ్యాక్టరీ, శ్రీని ఫుడ్స్. ఇలా మీ వాళ్లకు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఇదంతా చేయడం లేదంటారా?

వాస్తవం: అసలు ఈసారి శ్రీని ఫుడ్స్ ఫ్యాక్టరీ పనిచేయలేదు. గల్లా ఫ్యాక్టరీ జిల్లాలోనే అత్యధికంగా రైతులకు రూ.6 ఇస్తోంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ ఫ్యాక్టరీ రూ.4 మాత్రమే ఇస్తోంది. అందులోనూ తమ పార్టీ సానుభూతిపరులైన రైతుల నుంచే కొంటున్నారు. ఇప్పటికి 8 వేల టన్నులే సేకరించారు. అలాగే వైసీపీ నాయకులు నిర్వహిస్తున్న ర్యాంపుల్లో రూ.2 మాత్రమే ఇస్తున్నారు.

జగన్: వైసీపీ పాలనలో మేం కిలోకు రూ.29 ఇస్తే.. ఇప్పుడు రూ.రెండున్నర నుంచి రూ.మూడు ఇస్తారా?

వాస్తవం: గతేడాది రూ.29 చొప్పున కొనుగోలు చేసింది ప్రభుత్వం కాదు, ఫ్యాక్టరీలు. అప్పుడు డిమాండ్ ఉండడంతో కొన్నారు. గతేడాది 1.7 లక్షల టన్నుల దిగుబడి మాత్రమే రావడంతో ఫ్యాక్టరీలు కొన్నాయి. ఈసారి చిత్తూరు జిల్లాలో మాత్రమే 5 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ఇలాగే 2023లో అధిక దిగుబడి వచ్చి ధర పతనమైపోయింది.అప్పట్లో జగన్ ప్రభుత్వం రైతుల్ని ఆదుకోలేదు.

జగన్: ఇప్పటివరకు రూ.4 సబ్సిడీ ఎంత మంది రైతులకు అందించారు? రూ.8 చొప్పున ఎంత మందికి ఫ్యాక్టరీలు చెల్లించాయి?

వాస్తవం: ఇప్పటివరకు జిల్లాలో 40,977 మంది రైతుల నుంచి 2,85,695 టన్నుల మామిడిని కొనుగోలు చేశారు. ఇంకా సేకరణ జరుగుతోంది. రెండు వారాల్లో పూర్తవుతుంది. ఆయా ఫ్యాక్టరీల వద్ద ప్రభుత్వ ఉద్యోగుల బృందం రైతుల నుంచి బ్యాంకు అకౌంట్ వంటి వివరాలు సేకరిస్తోంది. తాజాగా రూ.260 కోట్ల సబ్సిడీ విడుదల చేస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. రైతుల ఖాతాల్లో ఒకేసారి నిధులు జమ కానున్నాయి. జిల్లాలో ఫ్యాక్టరీలు కిలోకు రూ.6 అందిస్తున్నాయి. అక్కడక్కడ కొన్ని మాత్రమే రూ.5 ఇస్తున్నాయి. ప్రతీసారిలాగే ఒకేసారి బిల్లుల్ని రైతులకు అందిస్తాయి.

జగన్: ఇక్కడ రూ.12 మద్దతు ధర అమలు కావడం లేదు. అదే పొరుగు రాష్ట్రం కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే రూ.16 చొప్పున కొంటున్నారు.

వాస్తవం: కర్ణాటకలో రూ.16 చొప్పున కాయల్ని కొనడం లేదు. అది మద్దతు ధర మాత్రమే. అక్కడ అనేక ఆంక్షలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.4 ఇస్తున్నాయి. కర్ణాటకలో రైతుకు గరిష్ఠంగా రూ.40 వేలు అందితే, ఇక్కడ గరిష్ఠం లేదు. రూ.2 లక్షలు అందినవారూ ఉన్నారు.

ఆక్రమణలో 1343 ఎకరాలు

దేవదాయ శాఖ భూములపై డీఆర్వో - 30 రోజుల్లోగా సర్వే పూర్తిచేయాలని ఆదేశం



జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న డీఆర్వో మోహన్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్రజ్యోతి):దేవదాయ శాఖ భూములకు సంబంధించి జిల్లాలో 1343.17 ఎకరాలు ఆక్రమణల పాలయ్యాయని డీఆర్వో మోహన్‌కుమార్ తెలిపారు.వాటి పరిరక్షణకు రెవిన్యూ, ఇతర అనుబంధ శాఖలతో దేవదాయ శాఖ అధికారులు, సమన్వయం చేసుకుని కృషిచేయాలని ఆయన ఆదేశించారు.చిత్తూరులోని డీఆర్వో చాంబర్‌లో దేవాదాయ భూముల పరిరక్షణపై జిల్లాస్థాయి కమిటీ సభ్యులతో డీఆర్వో అధ్యక్షతన శుక్రవారం సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 17,540 ఎకరాల దేవదాయ శాఖ భూములుండగా, వాటిలో 1343.17 ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. వీటిపై కోర్టుల్లో కేసులున్నచోట వాటి స్టే వెకేషన్ కోసం కౌంటర్ పిటీషన్లు దాఖలు చేయాలని దేవాదాయశాఖ అధికారులను డీఆర్వో ఆదేశించారు. 9761 ఎకరాలకు గాను గత సెప్టెంబరు నెలలో నిర్వహించిన సమావేశం నాటికి 4866 ఎకరాల భూములు 1బీ అడంగళ్‌లో దేవాలయాలు, వాటి భూవిస్తీర్ణ వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. జూన్ ఆఖరు నాటికి మరో 5500 ఎకరాలకు సంబంధించి 1బీలో భూ వివరాల నమోదు జరిగిందని చెప్పారు. మరో 2200 ఎకరాలకు పైబడిన భూవివరాలను 1బీ అడంగళ్‌లో దేవాలయాల పేర్లతో పాటు భూవివరాల నమోదుకు చర్యలు చేపట్టాలని రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. కొన్నిచోట్ల దేవదాయశాఖ అధికారులు లోపాయకారీగా భూములను తక్కువ ధరకే వేలం పాటలో లీజుకు ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. సరైన ధరకు వేలం నిర్వహించి, భూములను లీజుకు ఇవ్వాలని దేవాదాయశాఖ ఈవోలను ఆదేశించారు. వివాదాస్పద భూములన్నింటినీ సర్వే చేయాలని సూచించారు. పెండింగ్‌లో వున్న జాయింట్ సర్వేను 30 రోజుల్లోగా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పూర్తిచేయాలని ఆదేశించారు. 1బీ అడంగళ్‌లో పేర్ల మార్పులు, చేర్పులను 45 రోజుల్లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఆలయాల ఆదాయం పెంచాలని, దేవాలయ భూములను గుర్తించిన తర్వాత వాటిని లీజులకు ఇవ్వడం ద్వారా దేవాలయాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని డీఆర్వో సూచించారు.ఎండోమెంట్ కమిషనర్ చిట్టెమ్మ, డీపీవో సుధాకర రావు, చిత్తూరు సబ్ రిజిస్ట్రార్ హేమంతరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవదాయ భూ ఆస్తుల పరిరక్షణకు కమిటీ

దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించేందుకు జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు.కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీకి జిల్లా దేవదాయ శాఖ అధికారి లేదా అసిస్టెంట్ కమిషనర్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. సభ్యులుగా ఎస్పీ, జేసీ, డీఆర్వో, సబ్ కలెక్టర్, ఆర్డీవో, డీపీవో, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, సర్వే శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్లు ఉంటారు.

జిల్లా ఓటర్ల సంఖ్య 15,71,402

కొత్తగా 3,049మందికి ఓటింగ్ అవకాశం : కలెక్టర్



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): తాజా ఓటర్ల జాబితా మేరకు ఈనెల ఒకటో తేదీనాటికి జిల్లావ్యాప్తంగా 15,71,402 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఏడు నియోజకవర్గాల్లో 874 మృతుల పేర్లను తొలగించగా.. ఒకటి కంటే మించి రెండుమూడు చోట్ల పేర్లను నమోదు చేసుకున్న 833 మంది ఓటర్ల పేర్లను గుర్తించామన్నారు. కొత్తగా 3,049 మంది ఓటర్లకు ఓటింగ్ అవకాశం కల్పించామని చెప్పారు. 10,615 మందికి ఓటరు గుర్తింపు కార్డులు తపాలాశాఖ ద్వారా రిజిస్టర్ పోస్టులో పంపడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. బీఎల్వోలకు తరచూ శిక్షణ కార్యక్రమాలను జరుపుతున్నామన్నారు. ప్రజలకు అందుబాటులో పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేయాలని టీడీపీ ప్రతినిధి సురేంద్రకుమార్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కొత్తగా ఓటర్లుగా నమోదైన వారికి కార్డులను త్వరగా అందించాలని బీజేపీ నేత అట్లూరి శ్రీనివాసులు కోరారు. ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి ఓటర్ల పేర్లు మార్పులు జరగడం లేదని, వీటిపై దృష్టి సారించాలని సీపీఎం ప్రతినిధి గంగరాజు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో మోహన్ కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు ఉదయ్ కుమార్(వైసీపీ), బాలసుబ్రహ్మణ్యం(ఆప్), పరదేశి(కాంగ్రెస్), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ వాసుదేవన్ తదితరులు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరుకు నేడు ఎంపీ, ఇద్దరు మంత్రులు

గంగాధరనెల్లూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): గంగాధరనెల్లూరు మండలంలో ప్రభుత్వ విప్ థామస్‌తో కలిసి జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిలు శనివారం పర్యటించనున్నారు. ఉదయం 10.30గంటలకు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ పక్కన రూ.61లక్షలతో నిర్మించనున్న అన్నక్యాంటీన్ భవనానికి భూమిపూజలో పాల్గొంటారు. తర్వాత నెల్లేమిట్ట వద్ద రూ.25లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డుకు, చిన్నమిట్టపల్లెలో రూ.15లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డుకు ప్రారంభోత్సవాలను చేస్తారు. అలాగే నెల్లేపల్లె దళితవాడలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పాల్గొనున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు స్వామిదాస్, ప్రధానకార్యదర్శి జ్యోతిరెడ్డి తెలిపారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank | సమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను **జూలై 23, 2025**న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068762008225	ఎమ్ జి రవీంద్ర
068762010745	ఎమ్ రాజేంద్ర
068762019119	ఎమ్ వరీద్ అహ్మద్
శాఖ పేరు: అమలాపురం	
044162010122	గుడవల్లి నాగేంద్ర
శాఖ పేరు: బాపులపాడు - హనుమాన్ జంక్షన్	
412862002742	దనికొండ దుర్గారావు
శాఖ పేరు: చిత్తూరు	
116662008084	జయ పాల్
శాఖ పేరు: కడప	
067462014268	చైతన్య పోతనబోయిన
067462014286	రాజుగొల్ల శ్రీనివాసులు
శాఖ పేరు: దమ్మపురు - గాజులదిన్నె	
424962001087	షేక్ ఉష
శాఖ పేరు: డోన్	
794962000422	దాసరి రామాంజనేయులు
శాఖ పేరు: గాజువాక	
110862005409	రంజిత్ కుమార్ చలసాని
శాఖ పేరు: గుంతకల్	
067162015171	కె నందగోపాల్
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179762006079	అనురాధ పెండ్యాల
శాఖ పేరు: జొల్లకల్లు	
307462000980	నన్నెపోగు సురేంద్రబాబు
శాఖ పేరు: కదిరి	
395462004263	బోనాల మొహమ్మద్ కలీద్
395462003399	వడిత్య నాగరాజు నాయక్
శాఖ పేరు: కల్వారి	
306962000562	చిన్న ప్రసన్న
శాఖ పేరు: కనిగిరి	
069862018015	తమ్మినేని భాస్కర్ రెడ్డి
069862017489	కొరి లక్ష్మి
శాఖ పేరు: కరివేన	
752462000480	దాసరి వెంకటరమణ
752462001228	దాసరి పెద్దయ్య
752462000963	బనాల బ్రహ్మయ్య
శాఖ పేరు: మాచర్ల- ఆంధ్రప్రదేశ్	
377062004290	ప్రణయ్ చింతమల్ల
శాఖ పేరు: మార్కాపురం	
395162000902	కుంటేటి శంకర్
శాఖ పేరు: నాయుడుపేట	
069462011307	లక్ష్మీ నవీన
శాఖ పేరు: నందలూర్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
177562000839	గొర్ర శ్రీనివాసులు
శాఖ పేరు: నంద్యాల	
068862014426	బుగ్గ సురేష్
068862014900	దక్కా సురేంద్ర
శాఖ పేరు: నర్సీపట్నం	
400262004575	బట్లా గంగా గణేష్
400262003942	లెక్కల హరి బాబు
400262004860	అల్లు శంకర్‌రావ్
శాఖ పేరు: నూజివీడు	
198262005502	పిన్నిబోయిన రంగారావ్
శాఖ పేరు: పలాస	
069962011340	జె భగవతి
శాఖ పేరు: పార్వతీపురం	
070162017038	బంగారు మధుసూదన్ రావ్
శాఖ పేరు: పెద్ద టేకూర్	
285762000841	అడ్డకుల సుంకులమ్మ
285762001027	కున్నూరు జయచంద్రుడు
శాఖ పేరు: పెద్దాపురం	
067862017090	దుర్గాప్రసాద్ అనపర్తి
శాఖ పేరు: పోరంకి	
236862001926	బొడపాటి కృష్ణ భరత్
శాఖ పేరు: ప్రొద్దుటూర్	
067562012573	వాగిపోగు వినోద్
067562013142	దవ్వా వెంకట సుబ్బారెడ్డి
శాఖ పేరు: పుట్టపర్తి	
130662008045	దాకల రాజు
శాఖ పేరు: పుత్తూరు- ఆంధ్రప్రదేశ్	
200462006100	పి విద్యాసాగర్
200462005735	జె శివ కుమార్
శాఖ పేరు: రైల్వే కోడూర్	
430662002653	కంచిరాజు నాగార్జున
శాఖ పేరు: రాజంపేట్	
067662009660	ఒబిలి హేమ కుమార్
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362013186	గూడూరు రవి శంకర్
048362013207	గూడూరు రవి శంకర్
048362015642	దిన్నం మంగాదేవి
శాఖ పేరు: రణస్థలం	
744062001249	కొనేటి లక్ష్మీనారాయణ
744062000907	శిరమణ సురేష్
శాఖ పేరు: రాజోల్	
202462005137	కంచి ఆదిలక్ష్మి
శాఖ పేరు: రేపల్లె	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
400162004353	రామ్‌బాబు గుర్రం
శాఖ పేరు: తాడేపల్లిగూడెం	
253062001872	వల్లి శేఖర్
253062001873	వల్లి శేఖర్
శాఖ పేరు: తాటిపర్తి	
284762000869	జీలకర్ర శ్రీ రామ గోవింద కుమార్
శాఖ పేరు: వినుకొండ	
395062000785	మము వెంకటేశ్వర్లు
శాఖ పేరు: విశాఖపట్నం- అక్కయ్యపాలెం	
241162001002	తీతడ దనశేఖర్
శాఖ పేరు: విజయనగరం	
070262006470	బొయాన తిరుమలరావ్
శాఖ పేరు: వొమ్మంగి	
307262002600	రమేష్ దేవర
307262001458	గడిదల నాని
శాఖ పేరు: యర్రగుంట్ల	
131062006514	జెల్లి రవి
131062006994	బోయిన చిన్నతిరుపత్తయ్య
శాఖ పేరు: బెంగళూరు- కార్తీక్ నగర్	
543062000047	కొండూరు సతీష్‌కుమార్ రాజు
శాఖ పేరు: బెంగళూరు- వైట్‌ఫీల్డ్ హోప్ ఫామ్	
218162002783	సప్త అరుణ్
శాఖ పేరు: బెర్‌హంపూర్- గోసానినుగాం	
439562000772	రాహ్తి శ్రీకాంత్ కుమార్
శాఖ పేరు: గద్వాల్	
092062014524	గట్టు చిన్న దొలు
092062015982	మహెబూబ్ ముల్లా
శాఖ పేరు: హైదరాబాద్- గచ్చిబౌలి ఫైనాన్షియల్ జిల్లా	
180462009121	జి చిన్న ఈరన్న
శాఖ పేరు: హైదరాబాద్- రాజేంద్రనగర్-II	
499962000078	సిష్టాల వెంకట కాశీ విశ్వనాథ్
శాఖ పేరు: హైదరాబాద్- డా.ఎ.ఎస్.రావ్ నగర్	
024462008030	వేమసీదు భవాని
శాఖ పేరు: హైదరాబాద్- మియాపూర్	
111262003576	కరణం మదన్ మోహన్
శాఖ పేరు: సిద్దిపేట	
069162014676	స్వామి రాగుల
069162020617	ఉప్పరపల్లి రాజు
069162023454	వల్లప్ప మౌనిక
శాఖ పేరు: సిల్‌చార్	
061962007516	కంచర్ల కిరణ్ కుమారి

తేది: 12.07.2025
ప్రదేశము: అనకాపల్లి, అనంతపురం, అన్నమయ్య, బాపట్ల, చిత్తూర్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, వై.యస్.ఆర్, ఆంధ్ర, Cckunts, గద్వాల్, మహబూబ్‌నగర్, మెదక్, సిద్దిపేట

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున


ఫస్ట్ ఏడీజే ఏపీపీగా చంద్రశేఖర్



చిత్తూరు లీగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా కోర్టుల సముదాయ భవనంలో ఉన్న మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా మద్దిపట్లపల్లి చంద్రశేఖర్ నాయుడిని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీచేసింది. ఈయన గతంలో జీపీ (గవర్నమెంట్ ప్లీడర్)గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు న్యాయవాదుల శుభాకాంక్షలు తెలిపారు.

టీచర్ల జాతీయ పురస్కారాల నామినేషన్లకు రేపే ఆఖరు

చిత్తూరు సెంట్రల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): టీచర్ల 2025 జాతీయ పురస్కారాలకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ నామినేషన్ దాఖలు చేయడానికి గడువు ఆదివారంతో ముగియనుందని డీఈవో వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హార్డు కాపీలను చిత్తూరు డీఈవో కార్యాలయంలో చేర్చాలని సూచించారు. టీచర్లవారీగా ఫైనల్ సబ్మిషన్ ఆఫ్ సెల్ఫ్ నామినేషన్ గడువు ఈనెల 15వ తేదీనాటికి ముగియనుందని పేర్కొన్నారు.



శ్రీవారి సేవలో ప్రముఖులు



తిరుమల, జూలై11(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సహా పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, గుజరాత్ చీఫ్ సెక్రటరీ పంకజ్ కుమార్, తెలంగాణ జాయింట్ సెక్రటరీ కె శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వీరిలో ఉన్నారు.

యనమల రామకృష్ణుడు

రుయాస్పత్రికి కందారపు రాజమ్మ కళ్లు దానం

తిరుపతి(వైద్యం), జూలై 11(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి తల్లి కందారపు రాజమ్మ(82) అనారోగ్యంతో స్విమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. ఆమె కళ్లను రుయాస్పత్రి కంటి నిధికి దానం చేసేందుకు మురళి ముందుకొచ్చారు. ఈ విషయాన్ని ఆస్పత్రి కంటి విభాగాధిపతి డాక్టర్ చలపతిరెడ్డి దృష్టికి తీసికెళ్లడంతో టెక్నీషియన్ రమేష్.. మృతురాలి కళ్లను సేకరించి కంటి నిధిలో భద్రపరిచారు. కంటి చూపులేని వారికి తన తల్లి కళ్లతో లోకంచూసే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో కళ్లను దానం చేసేందుకు ముందుకు వచ్చినట్లు మురళి తెలిపారు. రాజమ్మ కుటుంబీకులను రుయా సూపరింటెండెంట్ రాధ, వైద్యాధికారులు అభినందించారు.



తన తల్లి కళ్లను రుయాస్పత్రి కంటి నిధికి దానం చేస్తున్న కందారపు మురళి

సర్వ దర్శనానికి 16 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 16 గంటల సమయం పడుతోంది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 9 షెడ్లలో సర్వదర్శన భక్తులు నిండిపోయి క్యూలైన్ శిలాతోరణం సర్కిల్ వరకు వ్యాపించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

బుధవారం హుండీ ఆదాయం: రూ.4.54 కోట్లు

గురువారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 63,473

తలనీలాలు సమర్పించినవారు: 27,796



విద్యా సంస్థల ప్రాంగణాల్లో 'పొగాకు' విక్రయాలపై కొరడా

● విస్తృతంగా పోలీసుల తనిఖీలు ● ఇప్పటికి 56 కేసులు నమోదు



పొగాకు ఉత్పత్తులు తీసుకోబోమంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసు అధికారులు

తిరుపతి(నేరవిభాగం), జూలై 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విద్యాసంస్థల ప్రాంగణాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికి 56 కేసులు నమోదు చేశారు. విద్యాసంస్థలకు 200 మీటర్ల లోపు పొగాకు విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు చేసి ఒక్కో దుకాణాదారుడికి రూ.200 అపరాధ రుసుం విధించారు. మళ్లీ విక్రయాలు జరిపితే నేరుగా కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని హెచ్చరించారు. ఇకపై అన్ని మాల్స్, షాపులు, దుకాణాలు, ఇతర వాణిజ్య, వర్తక దుకాణాల్లోనూ ముమ్మరంగా తనిఖీలు చేసి పొగాకు ఉత్పత్తులు విక్రయాలు చేస్తున్న వారిపై మరిన్ని కేసులు నమోదు చేస్తామని తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం హెచ్చరించారు. దీనికి సంబంధించి ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని దుకాణాలను తనిఖీ చేసి ప్రతి రోజు నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎస్వీఎస్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు డీఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్'పై అవగాహన తరగతులు నిర్వహించారు. అంతకుముందు గోవిందరాజస్వామి ఆలయ ప్రాంగణంలో అన్ని దుకాణాలు తనిఖీ చేసి పొగాకు ఉత్పత్తులు విక్రయించే వాటికి అపరాధ రుసుం విధించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీతో పాటు సీఐలు శ్రీనివాసులు, మురళీమోహన్, పోలీసులు పాల్గొన్నారు.

70 విద్యా సంస్థల్లో ఈగల్ టీమ్‌లు ఏర్పాటు

వారం రోజులుగా 70 విద్యాసంస్థల్లో ఈగల్ టీమ్‌లు ఏర్పాటు చేశారు. మిగతా వాటిలోనూ ఏర్పాటు చేసే దిశగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎనిమిది.. ఆపై తరగతులకు సంబంధించిన అన్ని విద్యాసంస్థల్లో ఈగల్ టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ భక్తవత్సలం చెప్పారు. ఈ టీమ్‌లో ప్రధానోపాధ్యాయుడు, కళాశాల ప్రిన్సిపల్ నామినేట్ చేసిన ఇద్దరు సీనియర్ అధ్యాపకులు కో ఆర్డినేటర్లుగా ఉంటారు. వారిలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వారికి ప్రాధాన్యమిస్తారు. ఇద్దరు విద్యార్థులు, మరో ఇద్దరు విద్యార్థినులు ఉంటారు. వీరు ఆయా విద్యాసంస్థల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, వినియోగం, మత్తు పదార్థాలు, గంజాయి వినియోగం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తారు. అంతే కాకుండా ప్రతి తరగతిలో విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటారు.



దుకాణాల వద్ద తనిఖీలు



టమోటా లోడుతో బోల్తా పడిన వాహనం (ఇన్‌సెట్‌లో) మృతి చెందిన మహబూబ్ బాషా

భాకరాపేట ఘాట్‌లో రోడ్డు ప్రమాదం

● ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్న మినీ లారీ ● ఒకరి దుర్మరణం.. ఇద్దరికి తీవ్రగాయాలు

చంద్రగిరి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): టమోటా లోడ్‌తో వేగంగా వస్తున్న మినీ లారీ అదుపు తప్పి మోటారు సైకిల్‌ను ఢీకొని బోల్తాపడిన ఘటనలో ఒకరు దుర్మరణం చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన చంద్రగిరి మండలం కళ్యాణి డ్యామ్ సమీపంలోని భాకరాపేట ఘాట్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. భాకరాపేట సమీపంలోని దీన్‌ధార్‌పల్లెకు మహబూబ్ బాషా(58).. చంద్రగిరి మండలం కాశిపెంట్ల వద్ద హెరిటేజ్ ఫ్యాక్టరీలో వర్క్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన తన విధులు ముగించుకుని, స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. కళ్యాణి డ్యామ్ సమీపానికి వచ్చే సరికి.. మదనపల్లె నుంచి టమోటా లోడ్తుతో అతివేగంగా వస్తున్న మినీలారీ ఈ ద్విచక్ర వాహనంపై దూసుకెళ్లి, రోడ్డు పక్కన కల్వర్టులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహబూబ్‌బాషా అక్కడిక్కడే మృతి చెందారు. లారీ డ్రైవర్లు గుడివాకు చెందిన ధర్మయ్య, హుస్సేన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చంద్రగిరి పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చికిత్స పొందుతున్న లారీ డ్రైవర్లు ధర్మయ్య, హుస్సేన్

విధుల్లో నిర్లక్ష్యం వహించిన ట్రాన్స్‌కో ఏఈ సరెండర్

బుచ్చినాయుడుకండ్రిగ, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండల ట్రాన్స్‌కో ఏఈగా పనిచేస్తున్న చలపతి విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో ఎస్ఈ కార్యాలయంలో సరెండర్ చేసినట్లు శ్రీకాళహస్తి ఏడీఈ సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏఈ చలపతి 33కేవీ ఫీడర్‌లో మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహించి వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ ఇవ్వలేదని తెలిపారు. వినియోగదారుల సమస్యలపై స్పందించకపోవడం, విద్యుత్ సరఫరాలో పలుమార్లు అంతరాయం చోటు చేసుకున్నా పట్టించుకోకపోవడంతో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అధికం కావడంతో ఎస్ఈ సురేంద్ర నాయుడి ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి మండల ఏఈగా విధుల నుంచి తప్పించి ఎస్ఈ కార్యాలయంలో రిపోర్టు చేయవలసిందిగా ఆదేశాలు వచ్చినట్లు ఏడీఈ తెలిపారు.

అంగన్వాడీ పుస్తకాల ఆవిష్కరణ

తిరుపతి(కలెక్టరేట్), జూలై 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అంగన్‌వాడీల్లో ఆట పాటలతో పాటు పుస్తకాల ద్వారా విజ్ఞానం పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్ 3నుంచి 6 వ సంవత్సరం వరకు పిల్లలకు అందజేసే పుస్తకాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఐసీడీఎస్ పీడీ వసంతాబాయి, అసిస్టెంట్ పీడీ వాసంతి తదితరులు పాల్గొన్నారు.





రూ.3 కోట్లతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీఐసీ కేంద్రం

ఐఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్

● రోజుకు 20 టన్నులు ప్రాసెస్ చేసేలా యంత్రాల ఏర్పాటు

● రేపు రాష్ట్రమంత్రి భరత్‌తో కలిసి ప్రారంభించనున్న కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్

ఏర్పేడు, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీలో పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్‌కు సంబంధించి ఏర్పాటైన కామన్ ఇంక్యుబేషన్ సెంటర్(సీఐసీ) ప్రారంభానికి సిద్ధంగా ఉంది. రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌తో కలిసి కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ఆదివారం ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. భారత ప్రభుత్వం ఈ కేంద్రాన్ని రూ.3కోట్లతో ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ, ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద అభివృద్ధి చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న 76 కేంద్రాల్లో తిరుపతిలో ఏర్పాటు అవుతున్న ఈ కేంద్రం ఒకటి. రూ.2,059 కోట్ల వ్యయంతో ఈకేంద్రాలను నిర్మిస్తున్నారు. ఈ కేంద్రాన్ని తిరుపతి ఐఐటీ రసాయనిక ఇంజనీరింగ్ ప్రొఫెసర్ కేఎస్ఎం రాఘవరావు సమన్వయంతో ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ మార్గదర్శనంలో అభివృద్ధి చేశారు. ఈ కేంద్రం ముఖ్యంగా పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్ మీద దృష్టి సారించనుంది. ఒక రోజుకు 20 టన్నుల వరకు మామిడి, అంజీర్, జామ తదితర పండ్లను ప్రాసెస్ చేసి జ్యూస్, పల్ప్, జామ్, పికిల్స్ వంటివి తయారు చేస్తారు. ఈ కేంద్రం విద్యార్థులకు పరిశోధన కేంద్రంగా కూడా ఉపయోగపడుతుంది. ఎంఎస్, పీహెచ్‌డీ విద్యార్థులకు ఫుడ్ టెక్నాలజీలో ప్రాక్టికల్ శిక్షణ పొందడానికి మెరుగైన అవకాశం ఉంటుంది. ఈ సెంటర్‌లో తయారయ్యే ఉత్పత్తులు స్వస్థ అనే బ్రాండ్ ద్వారా మార్కెట్‌లోకి రానున్నాయి.



సీఐసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన యంత్రాలు



కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

రౌడీయిజంతో కుటుంబాలు ఛిద్రం: డీఎస్పీ

శ్రీకాళహస్తి, జూలై 11(ఆంధ్రజ్యోతి): అనాలోచితంగా అత్యుత్సాహంతో రౌడీయిజానికి పాల్పడితే వారి కుటుంబాలన్ని తీవ్రంగా నష్టపోతాయని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి హెచ్చంచారు. ఇటీవల ప్రభుత్వాస్పత్రిలో రెండు వర్గాలు దాడులకు దిగిన ఘటన తెలిసిందే. దీనిపై రౌడీయిజాన్ని రూపుమాపాలన్న ధ్యేయంతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సబ్‌డివిజన్ పోలీసు యంత్రాంగం అంతా పట్టణంలో గురువారం రాత్రి కవాతు నిర్వహించి దాడి ఘటనలో పాత్రధారులైన వారి ఇళ్ల వద్దకు చేరుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తిలో సరికొత్త ఆలోచనతో రౌడీయిజాన్ని తగ్గించాలని నిర్వహించిన పోలీసు కవాతుకు అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముందుగా డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బంది సమావేశమయ్యారు. పట్టణ ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహిస్తూ 1వ వార్డు వరకు చేరుకున్నారు. ఇటీవల దాడిలో పాల్గొన్న వారి ఇళ్ల వద్దకువెళ్లి మైకుల ద్వారా రౌడీయిజానికి పాల్పడితే ఆయా కుటుంబంలో పిల్లలు, మహిళలకు సమాజంలో గౌరవం లోపిస్తుందని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల నియామకానికి కూడా అవకాశం కోల్పోతారని తెలిపారు. రౌడీషీటర్‌గా నమోదైతే జరిగే నష్టాలను తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు సహకరించడం, మత్తు వ్యసనాలకు గురైతే ఎదురయ్యే అనర్థాలను వివరించారు. అక్కడి నుంచి పట్టణంలోని పలుప్రధాన వీధుల్లో కవాతుగా సాగుతూ మంచినీళ్ల గుంట ప్రాంతానికి చేరుకున్నారు. ఇక్కడ దాడి ఘటనలో ఉన్న వారి కుటుంబాలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐలు గోపి, తిమ్మయ్య, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

10 మంది హెడ్ కానిస్టేబుళ్లకు పదోన్నతి

తిరుపతి(నేరవిభాగం),జూలై 11(ఆంధ్రజ్యోతి):జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న 10 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి కల్పిస్తూ ఎస్పీ హర్షవర్ధనరాజు ఉత్తర్వులు జారీ చేశారు. వీరందరికీ శుక్రవారం పోస్టింగ్‌లు ఇచ్చారు. ఇందులో సత్యనారాయణ సీఐడీ నుంచి ఇంకా రిలీవ్ కాలేదు. అలాగే సి.మురళిని తిరుమల టూ టౌన్ నుంచి తిరుపతి వెస్ట్‌కు, షేక్ జిలానీ ఫీర్‌ను రేణిగుంటకు, టి.గోపాల్‌ను అలిపిరి పీఎస్‌కు, ఎన్. శ్రీనివాసులును తిరుచానూరు నుంచి ఆర్‌సీ పురానికి, ఎన్. వెంకటేశ్వర రావును క్రైం స్టేషన్ నుంచి ఎంఆర్‌పల్లెకి, ఈశ్వర సింగ్‌ను శ్రీకాళహస్తి టూ టౌన్ నుంచి ఏర్పేడుకు, టి.సుబ్రమ్మణ్యం రెడ్డికి ఇంటెలిజెన్సు నుంచి రిలీవ్ అయి వచ్చిన తర్వాత పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఇక టి. పురుషోత్తమ ఆచ్చారిని క్రైం స్టేషన్ నుంచి చంద్రగిరికి, రాజగోపాల్ రెడ్డిని క్రైం స్టేషన్‌లో కోర్టు మానటరింగ్ విభాగం నుంచి రేణిగుంట విమానాశ్రయానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మఠం, కాలువ భూముల్లో నిర్మాణాలు

● అడ్డుకున్న అధికారులు ● ఆక్రమించి నిర్మిస్తే క్రిమినల్ కేసులు పెడతామన్న కలెక్టర్



మఠంభూమిలో నిర్మాణాల తొలగింపు తర్వాత అధికారులతో మాట్లాడుతున్న నిర్మాణదారులు

తిరుపతిరూరల్, జూలై11(ఆంధ్రజ్యోతి): తిరుపతిరూరల్ మండలం అవిలాల పంచాయతీ సర్వేనంబర్లు 145, 147లోని వివాదాస్పద మఠం భూముల్లో చేపడుతున్న నిర్మాణాలను శుక్రవారం రెవెన్యూ, ఎండోమెంట్ అధికారులు అడ్డుకున్నారు. న్యాయస్థానంలో కేసు నడుస్తున్న (స్టేటస్ కో) ఈ భూముల్లో పరకాల మఠం ద్వారా పొందిన నరసింహారెడ్డి, అతడి మనుషులు నిర్మాణాలు చేపడుతున్నారన్న సమాచారంతో ఇటీవల హథీరాంజీమఠం అధికారులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలతో శుక్రవారం ఆర్డీవో రామ్మోహన్, ఎండోమెంట్ ఈవో బాపిరెడ్డి, డీఎస్పీ ప్రసాద్, రూరల్ తహసీల్దార్ రామాంజులనాయక్, రూరల్‌సీఐ చిన్నగోవిందు ఈ భూములను పరిశీలించారు. నిర్మాణాల తొలగింపునకు అధికారులు ప్రయత్నించగా నిర్మాణదారులు అడ్డుకున్నారు. 'సర్వేనంబరు 145, 147లో హథీరాంజీమఠం, పరకాల మఠానికి సంబంధించి వివాదం నడుస్తోంది. దీనిపై హైకోర్టు స్టేటస్ కో విధించింది. ఇందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు' అంటూ నరసింహారెడ్డి, అతని తరపు వ్యక్తులను పిలిపించి మాట్లాడారు. కోర్టు ఉత్తర్వులు ధిక్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మఠంభూమికి సమీపంలోని అవిలాల గ్రామానికి సంబంధించి సర్వేనంబరు 146లో వాగుపోరంబోకు స్థలంలో చేపడుతున్న నిర్మాణాలను రూరల్ తహసీల్దార్ రామాంజులనాయక్ అడ్డుకున్నారు. ఇది కాలువభూమి కాదని, సర్వేనంబరు 147కి సంబంధించిన మఠంభూమి అని సేతుమాధవ్, మరికొందరు అడ్డుకున్నారు. ఈ భూమిని సర్వేచేశామని, సర్వేనంబరు 146కి సంబంధించి కాలువభూమిగా నిర్ధారణ అయిందని తహసీల్దార్ వివరించారు. దీనిపై ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశామని, ఎంతకూ స్పందించకపోవడంతో తొలగింపు చర్యలు చేపట్టామన్నారు. సర్వేకోసం రెండువారాల గడువు కావాలని సేతుమాధవ్ కోరగా, వారం రోజుల్లో సర్వే ప్రక్రియని పూర్తిచేయాలని తహసీల్దార్ సూచించారు. కాగా సర్వేసమయంలో ప్రైవేట్ సర్వేయర్‌తోపాటు డిస్ట్రిక్ట్ సర్వేయర్‌ని కూడా పంపుతామని, కాలువభూమిగా నిర్ధారణ అయిన వెంటనే నిర్మాణాలు తొలగిస్తామని సూచించారు. ఎండోమెంట్‌భూములు, కాలువపోరంబోకు భూముల ఆక్రమణలపై ఆయా విభాగ అధికారులు స్పందించారు. ఈవివాదంపై కలెక్టర్ వెంకటేశ్వర్ స్పందించారు. మఠంభూమి, ప్రభుత్వభూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హైకోర్టు స్టే విధించినా మఠంభూములను ఆక్రమించడం, నిర్మాణాలు చేపట్టడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



నిర్మాణదారులతో మాట్లడుతున్న ఎండోమెంట్ ఈవో బాపిరెడ్డి, ఆర్డీవో రామ్మోహన్, డీఎస్పీ ప్రసాద్

ఆక్రమణల తొలగింపును అడ్డుకున్న ఆరుగురిపై క్రిమినల్ కేసులు

తిరుపతి (నేరవిభాగం), జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు, తొలగింపు సందర్భంగా రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించడం, బెదిరింపులకు పాల్పడిన ఘటనలో ఆరుగురిపై క్రిమినల్ కేసు నమోదైంది. తిరుపతి రూరల్ తహసీల్దారు బి.రామాంజులునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎంఆర్‌పల్లె పోలీసులు శుక్రవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. అవిలాలలోని, లింగేశ్వరనగర్‌లో సర్వేనెంబరు 146లో శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో రెవెన్యూ, పోలీస్ బలగాలు కలసి ఆక్రమ ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా దండు కామేశ్వరి, ఎన్.యశోద, సి.బాలాజీ, పి.సేతుమాధవ్, పి.మోహన్, ఐ.సాయిచరణ్ అధికారులను అడ్డుకున్నారు, దురుసుగా ప్రవర్తించారు, బెదిరింపులకు పాల్పడ్డారు. రెవెన్యూ శాఖ ఉపయోగిస్తున్న ఎక్స్‌కవేటర్‌ను బలవంతంగా నిలిపి వేయించారు. ప్రభుత్వ భూమిపై తమ అధికారం చూపుతూ, రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతో తహసీల్దారు ఎంఆర్‌పల్లె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పలు సెక్షన్ల కింద ఈ ఆరుగురిపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

పంటరుణ పరిమితి పెరిగింది

రూ.17,809.37 కోట్ల రుణాలు బ్యాంకర్ల లక్ష్యం



చిత్తూరు కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా రైతులకు బ్యాంకులు ఈసారి రుణపరిమితి పెంచాయి. ఈ ఏడాది రూ.17,809.37 కోట్లు రుణాలుగా ఇవ్వనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8,15,145 రైతు ఖాతాలకు రూ.17,809.37 కోట్లు రుణాలుగా అందించాలని బ్యాంకర్లు లక్ష్యం పెట్టుకున్నారు. గత ఏడాదిలో రూ.13,396.48 కోట్లు ఇవ్వగా ఈసారి 4412.89 కోట్లు పెంచారు. ప్రాధాన్యతారంగాలకు రూ.15,022.20 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ.2777.17 కోట్లు కేటాయించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ మొత్తం రుణ ప్రణాళికలో 68.4శాతం కేటాయించారు. రూ.12,195.27 కోట్లను 6.38 లక్షలమంది రైతాంగానికి రుణ ప్రణాళిక ద్వారా లబ్ధి చేకూర్చనున్నారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమల రంగానికి రూ.2216.07 కోట్లు (12.44శాతం), ఇతర ప్రాధాన్య రంగాలకు రూ.220.81 కోట్లు (1.35శాతం) కేటాయించారు.ఇందులో వాణిజ్య రంగ బ్యాంకుల ద్వారా రూ.11,843.43 కోట్లు (66.50శాతం), ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా రూ.4594.28 కోట్లు (25.79 శాతం), జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రూ.1233.59 కోట్లు (6.90శాతం), ఇతర చిన్నతరహా బ్యాంకుల ద్వారా రూ.138.07 కోట్లు (0.77శాతం) రుణాల కేటాయింపులు జరిగాయి. 2024-25లో రుణప్రణాళిక లక్ష్యం రూ.13,396.48 కోట్లు కాగా, లక్ష్యానికి మించి రూ.14,478.26 కోట్ల రుణాలిచ్చారు.జిల్లాలో వేరుశనగ, చెరకు, మామిడి, టమోటా, అరటి, వరి పంటలను ప్రధాన పంటలుగా గుర్తించారు.

సాంకేతిక కమిటీ ప్రతిపాదనకు ఆమోదం

వివిధ పంటలకు ఈసారి రుణపరిమితి పెరిగింది. జిల్లా సాంకేతిక కమిటీ పంటలకు రుణపరిమితి పెంచుతూ రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీకి ప్రతిపాదన పంపింది.రాష్ట్ర కమిటీ పరిశీలించి మార్పులు, చేర్పులతో ప్రతిపాదనను ఆమోదించింది.ఆ మేరకు కొన్ని పంటలకు జిల్లా కమిటీ పరిమితిని పెంచింది.హైబ్రిడ్ రకం వరికి ఖరీఫ్ పంటకాలంలో ఇస్తున్న రూ.46వేల నుంచి రూ.55వేలకు, రబీలో రూ.50 వేల నుంచి రూ.55 వేలకు రుణపరపతి అందిస్తారు. శ్రీవరిసాగుకు ఖరీఫ్, రబీ పంటకాలాలకు రూ.32 వేల నుంచి రూ. 40వేల వరకు ఇస్తారు. చెరకు (ప్లాంటేషన్)కు రూ.85 వేల నుంచి రూ.1.10లక్షల వరకు, వర్షాధారిత చెరకు పంటకు రూ.67వేల నుంచి రూ.80వేల మధ్య అందిస్తారు. నీటి ఆధారిత వేరుశనగ పంటకు ఎకరాకు రూ.35 వేల నుంచి రూ.41 వేల వరకు, వర్షాధారిత వేరుశనగ పంటకు రూ.30వేల నుంచి రూ.38 వేల మధ్య రుణపంపిణీ చేస్తారు.ఎకరా మినుములకు రూ.22 వేల నుంచి రూ.30వేల మధ్య, పెసలుకు రూ.22 వేల నుంచి రూ.24వేల మధ్య రుణాలను బ్యాంకర్లు ఇవ్వనున్నారు. ఉలవలకు మాత్రం ప్రస్తుతం ఎకరాకు ఇస్తున్న రుణ పరిమితిని రూ.22వేల నుంచి రూ.19 వేలకు తగ్గించారు. పొడినేలలో రాగుల పంటకు ప్రస్తుతం ఇస్తున్న రూ.22వేల పంటరుణాన్ని అలాగే కొనసాగించారు, తడినేలలో రాగుల పంటకు ప్రస్తుతం ఇస్తున్న రూ.22 వేల పంటరుణాన్ని రూ.25 వేలకు పెంచారు. పొడి నేలల్లో సజ్జలు, జొన్నల సాగుకు రూ.22 వేల నుంచి రూ.21 వేలకు తగ్గించగా, తడినేలలో రూ.22వేల నుంచి రూ.24 వేలకు పెంచారు. టమోటా స్థానిక రకానికి రూ.38 వేల నుంచి రూ.41 వేలకు పెంచగా, హైబ్రిడ్ రకానికి రూ.80 వేల నుంచి రూ.78 వేలకు తగ్గించారు. పెండాల్ రకానికి రూ.95 వేల నుంచి రూ.1.25లక్షలకు పెంచారు.ఉల్లిపాయకు రూ.40వేల నుంచి రూ.65వేల మధ్య ఇస్తారు. ఉర్లగడ్డకు రూ.40వేల నుంచి రూ.55 వేలకు, మునక్కాయ పంటకు రూ.30 వేలనుంచి రూ.49వేలకు, బొప్పాయికి రూ.72 వేల నుంచి రూ.1.20లక్షల మధ్య ఇస్తారు. మామిడికి రూ.40వేల నుంచి రూ.55 వేల మధ్య, సపోటాకు రూ.33 వేల నుంచి రూ.43 వేల మధ్య అందిస్తారు. బెండ హైబ్రిడ్ రకానికి రూ.35వేల నుంచి రూ.50వేల మధ్య రుణాలు అందిస్తారు. ఎకరా చామంతి పంటకు రూ.45వేల నుంచి రూ.60 వేల మధ్య రుణాలు అందిస్తారు.జామ పంటకు రూ.35 వేల నుంచి రూ.55 వేలకు పెంచగా ధనియాలకు రూ.25 వేల నుంచి రూ.24 వేలకు తగ్గించారు. కరివేపాకుకు రూ.38 వేల నుంచి రూ.60 వేలు ఇస్తారు. పాడిపశువుల కొనుగోలుకు రూ.38వేల నుంచి రూ.42 - 54వేల మధ్య ఇస్తారు.

జడ్పీ, ఆర్థిక సంఘ నిధులతో పనులు పూర్తి చేయండి

అధికారులకు కలెక్టర్ సూచన

చిత్తూరు కలెక్టరేట్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్, 15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాగునీరు, సిమెంటు రోడ్లు, మురుగు నీటి కాల్వలకు సంబంధించి పనులు మంజూరు చేశామన్నారు. పురోగతిలోని పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిధులు మంజూరైనా ప్రారంభంకాని పనులను రద్దు చేయాలని ఆదేశాలిచ్చారు. పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలని చెప్పారు. తాగునీరు, డ్రైనేజీలకు సంబంధించి రూ.5లక్షల్లోపు పనులు రెండు వారాల్లో పూర్తవ్వాలన్నారు. జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డీపీవో సుధాకర్‌రావులు సమయన్వయం చేసుకుని పనులన్నీ పూర్తయ్యేలా చూడాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు.. వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పైపుల్లోకి మురుగు కలవకుండా అవసరమైన చోట్ల మరమ్మతులు చేయాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఎస్‌ఈలు విజయ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం, ప్రశాంత జీవనం

ఎంపీ ప్రసాదరావు



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్ తదితరులు

చిత్తూరు సెంట్రల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): 'ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా. దీనిద్వారానే ఆరోగ్యం, ఆధ్యాత్మికం, ప్రశాంత జీవనం లభిస్తుంది' అని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయమూర్తులకు మూడ్రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఎంపీతోపాటు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర గ్రామస్థాయి నుంచి విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్క అధికారినీ అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యోగాను రోజూ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు. న్యాయమూర్తులు, మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కళాశాల ప్రిన్సిపాల్ జీవన జ్యోతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

చిత్తూరు సెంట్రల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎంశ్రీ కింద చేపట్టిన సివిల్ వర్కులు త్వరగా పూర్తి చేయాలని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ (ఎస్‌ఐఈఎంఏటీ) డైరెక్టర్ వీఎన్ మస్తానయ్య అన్నారు. శుక్రవారం స్థానిక సమగ్రశిక్ష కార్యాలయంలో సైట్ ఇంజనీర్లతో సివిల్ వర్కులపై సమీక్షించారు. పాఠశాలల్లో చేపట్టిన పనుల్లో నైపుణ్యత ఉండాలని, నిర్దేశించిన సమయంలో వాటిని పూర్తి చేయించాల్సిన బాధ్యత ఇంజనీర్లపై ఉందన్నారు. మోడల్ స్కూల్లో ప్రత్యేకంగా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డీఈవో వరలక్ష్మి, ఎస్‌ఎస్ ఏపీసీ వెంకటరమణ, ఈఈ మధుసూదన్‌రావు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

జగన్ పర్యటనలతో ప్రజలకు నష్టం

తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరి

చిత్తూరు సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్ పరామర్శల పేరుతో చేస్తున్న పర్యటనల్లో ప్రజలకు లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతోందని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణంగా మాజీ సీఎం వస్తున్నారంటే తమకు ఏదో మేలు జరుగుతుందని ప్రజలు అనుకుంటారన్నారు. అయితే ఆయన ఎక్కడ పర్యటించినా ఏదో ఒక విధ్వంసం, ప్రాణనష్టం జరుగుతూనే ఉందని తెలిపారు. జగన్ వస్తున్నారంటే ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. బంగారుపాళ్యం పర్యటనలోనూ మామిడి రైతులకు కలిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. చిత్తూరు ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసీపీ గూండాలు దాడిచేయడం హేయమైన చర్య అని తెలియజేశారు. ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు.

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడి హేయం

చిత్తూరు ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్



చిత్తూరులోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న ఫొటోగ్రాఫర్లు

చిత్తూరు సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి సీనియర్ ఫొటోగ్రాఫర్ శివకుమార్‌పై దాడి హేయమైన చర్య అని చిత్తూరు ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ (సీపీవీఏ) సభ్యులు అన్నారు. శివకుమార్‌పై దాడిని ఖండిస్తూ శుక్రవారం స్థానిక గాంధీ విగ్రహం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. బంగారుపాళ్యంలో మాజీ సీఎం జగన్ రెడ్డి పర్యటనలో ఫొటోలు తీస్తున్న శివకుమార్‌పై అల్లరి మూకలు దాడిచేయడం దారుణమన్నారు. ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనని అన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా, జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీవీఏ గౌరవాధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షులు ప్రకాష్, దొరై, కార్యదర్శి శంకర్, కోశాధికారి లోకనాథ్, సభ్యులు పవన్, విజయ్‌కుమార్, నాజ, ప్రసాద్, హరి, దేవ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితులు

- పరారీలో ప్రధాన నిందితుడు ప్రకాష్‌ఆచారి
- గాలిస్తున్న ప్రత్యేక బృందాలు

చిత్తూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి):బంగారుపాళ్యం జగన్ పర్యటనలో ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శివకుమార్‌పై దాడి చేసిన నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు. శివకుమార్‌ను బంగారుపాళ్యం పోలీసులు గురువారం మరోసారి విచారించారు. కేసులో ఏ1 నిందితుడు, వి.కోటకు చెందిన ప్రకాష్‌ఆచారి పరారీలో ఉండడంతో పోలీసుబృందం గాలిస్తోంది. ఇతను పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడకు అనుచరుడిగా ఉన్నాడు. ఇతను కాకుండా మరో ముగ్గురు పోలీసుల అదుపులో ఉన్నారు.వైసీపీ నేతలు విజయానందరెడ్డి ప్రధాన అనుచరుడు చక్రి,నారాయణస్వామి అనుచరులు జీడీనెల్లూరుకు చెందిన వినోద్, మోహన్ అదుపులో ఉన్నారు.

ఫొటోలో ఉన్నవారి గురించి ఆరా..

వీరితో పాటు వెదురుకుప్పం మండలం బొమ్మయ్యపల్లెకు చెందిన పి.ఉమాచంద్రరెడ్డి కూడా ఫొటోగ్రాఫర్‌ను కొడుతున్నప్పుడు ఎంకరేజ్ చేశాడని పోలీసులు గుర్తించారు. ఇతను వెదురుకుప్పం వైసీపీ మండల రైతు విభాగ అధ్యక్షుడిగా ఉన్నారు. అలాగే జీడీనెల్లూరు హరిజనవాడకు చెందిన మాజీ వలంటీర్ మదన్ కూడా ఫొటోలో ఉన్నారు. పెద్దపంజాణి మండలానికి చెందిన ఆర్.సతీష్‌రెడ్డి కూడా ఫొటోలో ఉండగా.. వీరి పాత్రపై పోలీసులు విచారిస్తున్నారు.కాగా, చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఫొటోగ్రాఫర్ శివకుమార్ ఆరోగ్యం మెరుగైంది. శనివారం డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డితో పాటు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం ప్రభుత్వం తరఫున శివకుమార్‌ను పరామర్శించనున్నారు.

బయో ఇథనాల్ ప్లాంటుతో లాభనష్టాలేంటి?

అభిప్రాయ సేకరణలో ప్రజల డిమాండు



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న జేసీ విద్యాధరి - హాజరైన గ్రామస్తులు

విజయపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): బయో ఇథనాల్ ప్లాంటు ఏర్పాటుతో కలిగే లాభనష్టాలను తమకు తెలియజేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. పన్నూరు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 47/1,2,3,4,5లో గ్రీన్ ఎనర్జీ ఎకో ఇథనాల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీవారు 300 కేఎల్‌డీ గ్రెయిన్ బేస్డ్ డిస్టలరీ యూనిట్, 9 ఎండబ్ల్యూ కోజనరల్ ప్లాంటు ఏర్పాటుకు జేసీ విద్యాధరి సమక్షంలో శుక్రవారం విజయపురం మండలంలోని బూచివానత్తం పంచాయతీ ఆమగుంటలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. రూ.300కోట్లతో 200 మంది మ్యాన్ పవర్‌తో ప్లాంటు ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యావరణ అనుమతుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామని కంపెనీ వర్గాలు తెలిపారు. కంపెనీకి చుట్టుపక్కల గ్రామాలైన ఆమగుంట, తెల్లగుంట, చెంగమనాయుడు కండ్రిగ, జీఎం పురం, బూచివానత్తం, పన్నూరు, గొల్లకండ్రిగ, పన్నూరు సబ్‌స్టేషన్ గ్రామాల నుంచి అభిప్రాయాలను సేకరించారు.

జనం ఏమన్నారంటే..

ప్లాంటు చుట్టుపక్కల 1,500 ఎకరాల్లో వ్యవసాయం జరుగుతుందని, సుమారు వెయ్యి కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని జనం తెలిపారు. ప్లాంటుకు 50 మీటరు దూరంలోనే పన్నూరు పెద్ద చెరువు ఉందని.. తాగు, సాగునీరు కలుషితమవుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాంటుకు నీరు ఎక్కడ నుంచి వస్తుంది.. వ్యర్థాలు ఎక్కడ పడేస్తారు.. బయో ఇథనాల్ చెరకు నుంచి తీసి ఎలాంటి ప్రాసెసింగ్ చేస్తారు.. వంటి పూర్తి సమాచారం తమకు తెలియజేయాలని కోరారు. మండలంలో పరిశ్రమల కోసం సుమారు 1,700 ఎకరాలు కోసలనగరం ప్రాంతంలో సేకరించారని, ఆ భూములు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా ప్రయత్నించాలని సూచించారు. తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో రాజేంద్ర, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, పర్యావరణ శాఖ అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన

నిందితుడికి మూడేళ్ల జైలు, రూ.5వేల జరిమానా



నిందితుడు చంద్రశేఖర్

చిత్తూరు లీగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం సుభాష్ రోడ్‌లో నివాసం ఉంటున్న చంద్రశేఖర్.. మదనపల్లె బాలికల హైస్కూల్ వద్ద విద్యార్థినులను చూసి మూత్ర విసర్జన చేయడం, వారితో అసభ్యకరంగా ప్రవర్తించడంతో హెచ్‌ఎం పద్మజ ఇచ్చిన ఫిర్యాదుతో 2017 మార్చి 8వతేదీన మదనపల్లె వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈకేసు శుక్రవారం చిత్తూరు పోక్సో కోర్టులో వాయిదాకు రాగా, న్యాయమూర్తి శంకర్‌రావు పూర్వాపరాలను పరిశీలించారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసును ఏపీపీ మోహనకుమారి వాదించారు.

డీటీ లేరని.. కౌన్సెలింగ్ ఆగుతుందా?

- ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల ఇక్కట్లు

శ్రీకాళహస్తి, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఈఏపీ సెట్ కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు మూడు రోజుల గడువుంది. డీటీ లేరని శ్రీకాళహస్తిలో ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు జారీ చేయడంలేదు. ఆయన సెలవులో ఉన్నారని, తమ కౌన్సెలింగ్ తేది ఆగుతుందా అని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. సమయానికి సర్టిఫికెట్లు పొందే విషయంలో టెన్షన్ పడుతున్నారు. ప్రస్తుతం ఈఏపీ సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్‌లో చేరేందుకు కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. దీనికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా జత చేయాలి. మరో మూడురోజులు మాత్రమే గడువు మిగిలి ఉంది. శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయంలో ఆదాయ ధ్రువీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ చేతికి అందక కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు వాపోతున్నారు. ఈ నెల 4న దరఖాస్తు చేసుకున్న కొందరు శుక్రవారం నాటికి కూడా ఇన్‌కం సర్టిఫికెట్ రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తహసీల్దారు జనార్దన్‌రాజును వివరణ కోరగా, డీటీ జగన్ సెలవులో ఉండటంతో ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ల జారీలో కొంతజాప్యం జరిగిందన్నారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి అధికారిని నియమించకపోవడాన్ని ప్రస్తావించగా, డిజిటల్ కీ లాగిన్‌ను ఇన్‌ఛార్జి అధికారి తెరిచే అవకాశం లేకపోవడంతో బాధ్యతలు అప్పగించలేదన్నారు. అందరికీ సోమవారం ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

ఎంపీ, ఎమ్మెల్యే



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్ తదితరులు

చిత్తూరు సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తున్నాయని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిత్తూరు నగరంలోని 15, 16, 17, 18 డివిజన్లలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, టీడీపీ నేతలతో కలిసి ఎంపీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఇప్పటికే పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు అమలు చేయడం జరిగిందని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేదీనుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కాజూరు బాలాజి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఈశ్వర్‌రావు, రాము, వరలక్ష్మి, చలపతి, కోడిబాబు, మధుబాబు, చిట్టి, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శిగా తిరుపతి కలెక్టర్

- ఐదు బంగారు కుటుంబాల దత్తత



దత్తత తీసుకున్న కుటుంబాలతో కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టరేట్), జూలై 11(ఆంధ్రజ్యోతి): ఐదు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా కలెక్టర్ వెంకటేశ్వర్ 'మార్గదర్శి'గా మారారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పీ-4 కార్యక్రమం కింద జిల్లాలో సామాజిక అభివృద్ధికి దోహదపడేలా, అందరికీ ఆదర్శప్రాయంగా మొదటగా ఐదు బంగారు కుటుంబాలను శుక్రవారం కలెక్టర్ వెంకటేశ్వర్ దత్తత తీసుకున్నారు. కలెక్టరేట్‌కు సమీపంలోని నక్కల కాలనీకి చెందిన నాలుగు, దామినేడుకు చెందిన ఓ కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. శుక్రవారం వారు కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేందుకు, ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాల్లో పునాదులు ఏర్పడేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఆ కుటుంబాల సంక్షేమం కోసం వ్యక్తిగతంగానే కాకుండా జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల సహకారం, సమన్వయంతో సాయం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమం జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులకు, సమాజ సేవకులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుంటే గ్రామీణాభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.

దత్తత తీసుకున్న కుటుంబాలు: షికారీ కాలనీకి చెందిన సావిత్రమ్మ, వేదవల్లి, అంబికా, బలరాం, దామినేడుకు చెందిన విజయశాంతి కుటుంబాలు.

తిరుమలలో పెరిగిన రద్దీ



రెండో శనివారం, ఆదివారం. ఈ రెండు రోజుల వరుస సెలవులతో గురువారం సాయంత్రం నుంచే తిరుమలకు భక్తుల రాక పెరిగింది. శుక్రవారం నాటికి రద్దీ మరింత పెరిగి.. స్వామి దర్శనం కోసం కిలోమీటర్ల కొద్దీ క్యూలలో భక్తులు వేచి ఉన్నారు. వీరికి దాదాపు 16 గంటల దర్శన సమయం పడుతోంది. ఇక, టైంస్లాట్ టోకెన్లు, టికెట్లు ఉన్న వారికీ మూడు నుంచి నాలుగు గంటల తర్వాతే స్వామి దర్శనం లభిస్తోంది. ఈ రద్దీ ప్రభావం గదులపైనా పడింది.

\- తిరుమల, ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF SURNAME

I, Kalaivani Ponnai Shanmugam (Old Name), W/o Srinivasulu Peyam . R/o. 24-104, Thati Thopu Street, Puttur, Tirupati Dt. Ap – 517583. I Changed My Surname To Kalaivani Poonai Shanmugam (New Name) W/o Srinivasulu Peyam Henceforth I Will Be Known As Kalaivani Poonai Shanmugam(New Name)

AJT - 1424

CHANGE OF SURNAME

I, SURENDRAN SYAM KUMAR S/o SURENDRA R/o 19-379/1, Balaji Nagar, Renigunta, Tirupati Dt - 517 520 AP, I Changed my name to SURENDRA SYAM KUMAR S/o SURENDRA Henceforth I will be known as SURENDRA SYAM KUMAR (New Name).

AJT - 1425

PLOTS FOR SALE

తిరుపతి CITY URBAN లొకేషన్ గల రేణిగుంట యోగానంద ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన, శ్రీనివాస మంగాపురం దాట గానే నారాయణ కాలేజీ ఎదురుగా, సి.రామాపురం, తనపల్లి, కమ్మపల్లి మరియు ఏర్పేడు, – IIT & IISER లకు సమీపాన KOBAKA వద్ద 3 Star Resortsతో TUDA అప్రూవల్స్ Layouts నందు Open Plots సేల్స్ కు కలవు. Contact: 95055 02346.

AJT - 1423

PLOTS FOR SALE

వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో తిరుపతి రోడ్డుకి TUDA అప్రూవల్ లేఅవుట్‌లో Plots, 1Sq.ft కమర్షియల్ Rs.1650, రెసిడెన్షియల్ Rs. 1125. Contact : 99660 66111.

AJT - 1422

WANTED

Wanted Teachers, Reputed School in Renigunta Seeking Passionate and dedicated Teachdrs for High School (Maths, Physics, Social & PET Female). Cont. : 7995657405.

AJT - 444

WANTED

Wanted Front Office Manager, Account Manager, Room Boys, Hotel Sunil Krishna, Old Tiruchanoor Road, Tirupati. Cell : 80999 80999, 88866 02345

AJT -215576

PLOT FOR SALE

తిరుపతి ద్వారకానగర్, OPP, S.V. అగ్రికల్చర్ కాలేజ్ వద్ద 40 అంకణములు (నార్త్ వెస్ట్ కార్నర్) & 120 అంకణములు నార్త్ ఫేస్ అమ్మబడును. సంప్ర: 89703 33399.

AJT - 239841

PLOTS FOR SALE

జోష్ ప్రాపర్టీస్ ద్వారకామయి 4 వెంకటగిరి రోడ్, 300 ఎకరాలలో అప్పాచి షూ కంపెనీ ఎదురుగా 22 ఎకరాల తుడ అప్రూవల్ ప్లాట్స్ అతి తక్కువ ధరలో అమ్మబడును. మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ఫోన్ : +91 94942 08717

AJT - 1409

PLOTS FOR SALE

అతి తక్కువ ధరల్లో, 46 సులభ వాయిదాల్లో, తుడా/ డిటిసిపి అప్రూవుడ్, స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కొరకు సంప్ర: 91145 61456

AJT - 1421

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 237905

HEALTH CARE

శ్రీవిష్ణు చిన్న పిల్లల హాస్పిటల్: Dr.K.కీర్తన గారిచే పుట్టిన బిడ్డల & చిన్నపిల్లల వైద్యనిపుణులు 24x7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ పక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ తిరుపతి. సంప్ర: 63035 53359

AJT - 1418

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

మామిడి రైతులకు అండగా ప్రభుత్వం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం

కుప్పం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు అండగా ఉంటుందని ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం అన్నారు. స్థానిక మండల సచివాలయంలో శుక్రవారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి రైతుల సమావేశం జరిగింది. ఉద్యానశాఖ జిల్లా అధికారి మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పీఎస్ఎం మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో తోతాపురి రకం మామిడికి ఉన్న ధరల అనిశ్చితి దృష్టిలో ఉంచుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కిలోకు రూ.4 వంతున మద్దతు ధరతోపాటు మొత్తం రూ.8 ధర నిర్ణయించారని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు మామిడి కాయలు కోసిన తర్వాత గుజ్జు పరిశ్రమలు, మండీలు, ర్యాంపులకు తరలించారన్నారు. ఇక్కడ నియమించిన అధికారులకు వారి పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పుస్తకం జిరాక్స్ కాపీలు అందించి నమోదు చేసుకోవాలన్నారు. ఒకవేళ రైతు సొంతంగా వేరే రాష్ట్రాలలోని గుజ్జు పరిశ్రమలకు సరఫరా చేస్తే ఆధారాలతో తమ సమీప రైతు సేవాకేంద్రంలోని అధికారి వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. ఇలా చేస్తే ప్రభుత్వం చెల్లించే మద్దతు ధర రైతుల బ్యాంకు అకౌంట్లకు జమవుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుప్పం ఉద్యానశాఖ ఏడీ పల్లవి, ఉద్యాన అధికారి దింపు ప్రియ, వింధ్య, నాలుగు మండలాల ఎంపీడీవోలు, రైతులు పాల్గొన్నారు.

మొక్కలే పర్యావరణ శ్వాసకోశాలు



పాఠశాలలో మొక్కలు పంపిణీ చేస్తున్న డీఆర్వో సమీర్‌బాషా

కుప్పం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి శ్వాసకోశాలు మొక్కలేనని కుప్పం అటవీ క్షేత్రాధికారి జయశంకర్, ఉప క్షేత్రాధికారి సమీర్ బాషా అన్నారు. కుప్పం, గుడుపల్లె మండలాలలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు శుక్రవారం అటవీశాఖ తరఫున వారు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో, డీఆర్వోలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఒక్కో మొక్క నాటి కాలుష్యం నుంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఎంఈవోలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు సకాలంలో పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అమరనాథ్

రొంపిచెర్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతుల సమస్యలు సకాలంలో పరిష్కరించాలని తహసీల్దార్ అమరనాథ్ సూచించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అధికారులు, వీఆర్‌వోలు, సర్వేయర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వినతులు, సమస్యలను వీఆర్వోలు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పుకునే సంస్కృతికి స్వస్తి పలకాలన్నారు. సమావేశంలో డీటీ కిరణ్‌కుమార్, ఆర్ఎస్ డీటీ లోకేష్, సీనియర్ సహాయకులు ముబారక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

ఉసిరి అలంకరణలో విరూపాక్షి మారెమ్మ



పుంగనూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణ నడిబొడ్డున వెలసిన విరూపాక్షి మారెమ్మ శుక్రవారం ఉసిరికాయ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి వేప, మామిడి ఆకులతో తోరణాలు కట్టి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు చేశారు. మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

మహిళ కడుపులో కణితి తొలగింపు

పుంగనూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు పుంగనూరు ప్రభుత్వాస్పత్రిలో వైద్యాధికారి డాక్టర్ హరిగోపాల్, డాక్టర్ రామాంజునేయలు నాయక్ పరీక్షలు చేసి కణితిని తొలగించారు. శుక్రవారం గంగవరం మండల కేంద్రం డ్రైవర్‌కాలనీకి చెందిన చంద్రశేఖర్ భార్య ఎం.లోకేశ్వరి (40) గత కొంతకాలం కడుపు నొప్పితో బాధపడుతోంది. పుంగనూరు ప్రభుత్వాస్పత్రిలో పరీక్షలు చేయగా 2 కిలోల కణితిని గుర్తించి తొలగించినట్లు వైద్యులు తెలిపారు.

సాయిబాబా పల్లకి ఊరేగింపు



రొంపిచెర్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రొంపిచెర్ల పట్టణంలోని శ్రీసిరిడీ సాయిబాబా ఆలయంలో శుక్రవారం ప్రత్యేకపూజలు చేశారు. ఉభయదాతలుగా మునిరాజ దంపతులు అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని పుష్పపల్లకీ లో మంగళవాయిద్యాల నడుమ పట్టణంలో ఊరేగింపు చేశారు. ఇంటింట పూజా సామాగ్రి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో తుల సీరాం, రామమూర్తి, కిరణ్, రామక్రిష్ణ, సతీష్ రాధాక్రిష్ణ తదితరలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్.శేషాద్రి

పలమనేరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కళాశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలమనేరు సమీపంలోని బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఎస్.శేషాద్రి ఎదుట వాపోయారు. శుక్రవారం ఆయన విద్యార్థినులతో మాట్లాడి కళాశాలలోని సౌకర్యాలను ఆరాతీశారు. సమస్యను జిల్లాకలెక్టరు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి పూజలు

బైరెడ్డిపల్లె, జూలై 11 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురవాలని కోరుకుంటూ మండలంలోని కీలతొరిడి గ్రామంలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మురళీధరాచార్యులు స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేకాలంకరణ చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పలమనేరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పలమనేరులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈనెల 12న శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జీవన్‌కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

కుప్పం, గుడుపల్లె మండలాల్లో..

కుప్పం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సబ్ స్టేషన్ల నిర్వహణ కారణంగా కుప్పం, గుడుపల్లె మండలాల పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని రెస్కో ఎండీ సోమశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు



అలంకరణలో బోయకొండ గంగమ్మ

చౌడేపల్లె, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతికరమైన రాహుకాలంలో పసుపు, కుంకుమ, గంధం, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ఈవో ఏకాంబరం భక్తుల ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



ఆర్టీసీ డిపో ఆవరణలో యూనియన్ జెండాను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

పుంగనూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పుంగనూరులో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో యూనియన్ అధ్యక్షుడు జేఎస్ఆర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌తో పోరాటాలు చేసి సాధించారని వివరించారు. సంఘ నాయకులు జీవీ రమణ, గంగాధర్, జీఎన్ రెడ్డి, బావాజాన్, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

ప్రజాసంఘాలపై కేసులు ఎత్తివేయాలి

పలమనేరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రాంతంలో పోలీసులు అక్రమంగా ప్రజాసంఘాల నాయకులు పీటీఎం శివప్రసాద్ తదితరులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని పలమనేరులోని ప్రజాసంఘాల నాయకులు డిమాండు చేశారు. శుక్రవారం పలమనేరులో వారు సమావేశమయ్యారు. సమావేశంలో మానవ హక్కుల సంఘ నాయకులు డీవీ మునిరత్నం, మహిళా నాయకురాలు రత్నమ్మ, సరస్వతి, యువజన సంఘ జిల్లా నాయకులు సోమశేఖర్, బిల్డింగ్ కార్మిక నాయకులు సాంబశివ, రైతు సంఘ నాయకులు సుబ్బన్న, పాల ఉత్పత్తిదారుల సంఘ నాయకులు గురురాజ, టైలర్ అసోసియేషన్ నాయకులు సూర శ్రీనివాసులు, హమాలీల నాయకులు ఆనంద్, మైనారిటీ నాయకులు అమానుల్లా, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు

రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడిగా గణేశ్



పుంగనూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడిగా నానబాల గణేశ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రవీంద్రనాథ్ తెలిపారు. గురువారం రాత్రి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరిగిన రోటరీక్లబ్ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రోటరీక్లబ్ పట్టణ అధ్యక్షుడిగా నానబాల గణేశ్, కార్యదర్శిగా సీఎస్ రాజారెడ్డి, బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా డాక్టర్ విజయకుమారి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరణ్‌కుమార్, పూల త్యాగరాజు, ఈఎస్ భాస్కర్‌శెట్టి, అనిల్, నాగిరెడ్డి, సురేశ్‌లను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

శ్మశానానికి స్థలం చూపాలి



మృతదేహం వద్ద నిరసన తెలుపుతున్న దళితులు

రామకుప్పం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం 89పెద్దూరు గ్రామంలో తమకు శ్మశాన స్థలం చూపాలంటూ శుక్రవారం స్థానిక దళితులు మృతదేహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల కాలంలో గ్రామంలో తమకు శ్మశాన స్థలం ఉండేదని.. కాలక్రమంలో కొందరు ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. దీంతో కొన్ని దశాబ్దాలుగా ఎవరైనా చనిపోతే వారి పొలాల వద్దే శవాలను ఖననం చేస్తున్నారన్నారు. పొలం లేని వారు చనిపోతే శవాన్ని ఎక్కడ ఖననం చేయాలో బోధపడక తీవ్ర అసౌకర్యానికి గురికావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ శ్మశాన స్థలాన్ని గుర్తించి, ఆక్రమణలు తొలగించి తమకు శ్మశాన స్థలం చూపాలని దశాబ్దాలుగా రెవెన్యూ అధికారులకు వినతులిచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి తమకు శ్మశాన స్థలాన్ని చూపాలని వారు కోరారు.

'కార్పెంటర్ల అభివృద్ధికి సహకరిస్తా'

చిత్తూరు సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కార్పెంటర్ల అభివృద్ధికి సహకరిస్తానని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు అన్నారు. నూతనంగా ఎన్నికైన విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సీకే బాబు, లావణ్య దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

అర్ధాంతరంగా సిమెంటు రోడ్ల నిర్మాణం

- ఏడాదిగా కొనసాగుతున్న పనులు
- అవస్థలు పడుతున్న లక్ష్మీనగర్ కాలనీ వాసులు



లక్ష్మీనగర్ కాలనీలో పనులు ఆగిపోవడంతో రాళ్లతో దర్శనమిస్తున్న వీధులు

పలమనేరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు మున్సిపాలిటీలోని లక్ష్మీనగర్ కాలనీలో ఏడాది క్రితం ప్రారంభించిన సీసీరోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిపేశారు. ఏడాది క్రితం లక్ష్మీనగర్ కాలనీలో సీసీరోడ్డు పనులను చేపట్టేందుకు కాంట్రాక్టరు కంకరవేసి రోలర్‌తో తొక్కించారు. దీంతో కాలనీ వాసులంతా తమ కాలనీలోని నాలుగురోడ్లు వేస్తున్నారని ఎంతో సంబరపడ్డారు. అయితే కారణాలు తెలియదు గాని కాంట్రాక్టరు సీసీ రోడ్డు పనులను అర్ధాంతరంగా నిలిపేశారు. దీనిపై అధికారులు సైతం నేటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. సాధారణంగా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచి వర్క్ ఆర్డర్ ఇస్తారు. దీంతో సంబంధిత కాంట్రాక్టరు వర్క్ఆర్డర్‌లో పేర్కొన్న మేరకు నిర్ణీత గడువులోపు పనులు చేపట్టాలి. అయితే పనులు అర్ధాంతరంగా పనులు నిలిపేస్తే తదుపరి టెండర్లు రద్దుచేసి మళ్లీ పనులు పూర్తిచేసేందుకు మరో కాంట్రాక్టరుకు పనులు అప్పగించాలి. ఇక్కడ అధికారులు ఆగిపోయిన పనుల గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. కాలనీ వాసులు ఆ మార్గాల్లో ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలనీలో సీసీరోడ్డు పనులు పూర్తిచేయాలని కోరుతున్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

అన్ని మండలాల్లో కుటుంబ నియంత్రణపై అవగాహన ర్యాలీలు



పలమనేరు మండలం కొలమాసనపల్లిలో ర్యాలీ / సోమల మండలం పెద్దఉప్పరపల్లెలో వైద్యసిబ్బంది ర్యాలీ / బైరెడ్డిపల్లె మండలం తీర్థంలో అవగాన ర్యాలీలో పాల్గొన్న వైద్యసిబ్బంది

సోమల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని సోమల వైద్యాధికారి జయసింహ అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సోమల, కందూరు, పెద్దఉప్పరపల్లె పీహెచ్‌సీ వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కాన్పుల మధ్య ఎడం ఉంటేనే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. వైద్యాధికారులు ప్రదీప్ కుమార్, బాలాజీ, విజయలక్ష్మి, అమరనాథ్, కుమార్, ఉదయభాస్కర్, చంద్రమ్మ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- **పలమనేరు:** పలమనేరు మండలం కొలమాసనపల్లిలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి అనౌఖి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌వో విజయభారతి, ఎంపీహెచ్ఎస్ మధు, రాణి, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.
- **బైరెడ్డిపల్లె:** దేశాభివృద్ధికి కుటుంబ నియంత్రణ అవసరమని తీర్థం పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తీర్థం గ్రామంలో వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అధిక జనాభా దేశ ప్రగతికి అవరోధమని, చిన్న కుటుంబం చింత లేని కుటుంబమని వివరించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే బైరెడ్డిపల్లె పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో బైరెడ్డిపల్లె వైద్యాధికారి విజయచందర్, డాక్టర్ శాలిని, పద్మావతి, సీహెచ్‌వో జయంతి, ఆరోగ్య విద్యాధికారులు కాంతమ్మ, సావిత్రి, వైద్యసిబ్బంది తిరుమలమ్మ, హరి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- **రొంపిచెర్ల:** కుటుంబ నియంత్రణతో తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని.. కుటుంబం సంతోషంగా ఉంటుందని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్‌నాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఈ రాజేశ్వరి, సూపర్‌వైజర్ పంకజ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు



బదిలీ అయిన ఉపాధ్యాయులతో ఎంఈవోలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం

కల్లూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు, గౌరవం లభిస్తుందని ఎంఈవోలు శిద్దరామయ్య, పోకల తాతయ్య తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాల ఆవరణలో హెచ్ఎం శ్రీవాణి అధ్యక్షతన సన్మాన సభను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ మంచి విద్యా బుద్ధులు నేర్పిన గురువు నిరంతరం గుర్తుండి పోతారన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసినా సమయపాలన పాటించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యాబోధన అందించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు వెంకటశిద్దులు, హనీఫ్, సైదుల్లా, వేణుగోపాల్, స్నేహమాలిని, హసీనా, పద్మవేణి, మోహన్, వెంకటరత్నం, కాటయ్య, హయత్ బాషాలను పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు ప్రకాష్, రమేష్‌శెట్టి, చలపతి, చంద్రబాబు, రహమత్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

వినడం అలవర్చుకుంటే జీవితం సుఖమయం



రాధామనోహర్ దాస్

చిత్తూరు కల్చరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యక్తి వినడం అలవర్చుకుంటే జీవితం సుఖమయం అవుతుందని అభయ్ హిందూ సేన వ్యవస్థాపకుడు రాధామనోహర్ దాస్ అన్నారు. నాగయ్య కళాక్షేత్రంలో శుక్రవారం ఆయన కేవలామృతం ప్రవచన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, ఉపన్యసించారు. సమాజంలో సాంకేతిక మాధ్యమాలు పెరిగిపోవడంతో వినడం కరువై.. పలు అనర్థాలు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే ప్రస్తుతం గురుశిష్యుల సంబంధం చూస్తే సమాజం భయ పడుతుందన్నారు. సృష్టిలో రాధగోవిందుల ప్రణయకావ్యంలో సామాజిక, సాంఘిక మనోవికాస విజ్ఞానం గ్రహిస్తే జన్మ సార్థకమవుతుందన్నారు. చిత్తూరు నారాయణి సేవాసమితి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీవరకు రోజూ సాయంత్రం ఆరు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పీఆర్వో కళ్యాణ చక్రవర్తి తెలిపారు.

గజవాహనంపై కోదండరాముడి రాజసం



తవణంపల్లె, జూలై 11 (ఆంధ్రజ్యోతి): టి.పుత్తూరు కోదండరామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు గజవాహనంపై విహరించారు. ఉదయం స్వామివారికి తిరుమంజనం, క్షీరాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవర్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు ఉంజల్‌సేవ నిర్వహించి..గజవాహనంపై అధిష్ఠింపజేసి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ ధర్మకర్త సిద్ధేశ్వరరెడ్డి, ఉభయదారులు, టి.పుత్తూరు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి



చిత్తూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ.. నగరం, పట్టణాల విస్తీర్ణం పెరిగిందని, దానికి తగ్గట్లుగా సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ కార్మికులకు వర్తింపజేయాలని కోరారు.

వైష్ణవిదేవికి ప్రత్యేక పూజలు



అలంకరణలో వైష్ణవిదేవి

చౌడేపల్లె, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పుదిపట్లలో వెలసిన వైష్ణవిదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలునిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వినోద్‌కుమార్‌రెడ్డి, శ్రావణి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పాఠశాలలకు మొక్కల పంపిణీ



ననియాల నర్సరీ నుంచి పాఠశాలలకు తరలిస్తున్న మొక్కలు

రామకుప్పం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం ననియాలలో అటవీ నర్సరీ నుంచి కుప్పం అటవీ రేంజ్ పరిధిలోని రామకుప్పం, శాంతిపురం, వి.కోట మండలాల పరిధిలోని పాఠశాలలకు శుక్రవారం 20 వేల మొక్కలను అందజేసినట్లు అటవీ క్షేత్రాధికారి జయశంకర్ తెలిపారు. మూడు మండలాల పరిధిలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, స్థానిక అటవీ అధికారులు వాటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ఆవరణల్లో మొక్కలు నాటి సంరక్షించాలని, వృక్షసంపద పెంపొందించడంతో కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేశారని ఆయన చెప్పారు.

21న చలో విజయవాడ

చిత్తూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జేఎల్ఎం గ్రేడ్-2 సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు సంఘ జిల్లా నాయకుడు విజయసారథి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎస్ఈని కలిసి వినతిపత్రం ఇచ్చారు.

నేడు బృందావన్‌లో గణిత ఫోరం సదస్సు

చిత్తూరు సెంట్రల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఏపీ గణిత ఫోరం ఉమ్మడి చిత్తూరు జిల్లా సదస్సు శనివారం స్థానిక బృందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించనున్నట్లు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణశివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే గణిత ఉపాధ్యాయులకు ఉదయం హ్యాండ్ బుక్‌పై శిక్షణ కార్యక్రమం ఉంటుందని, మధ్యాహ్నం గణితంపై విద్యార్థులతో అవధానం ఉంటుందన్నారు. గణిత ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

గజవాహనంపై కోదండరాముడి రాజసం



తవణంపల్లె, జూలై 11 (ఆంధ్రజ్యోతి): టి.పుత్తూరు కోదండరామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు గజవాహనంపై విహరించారు. ఉదయం స్వామివారికి తిరుమంజనం, క్షీరాభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవర్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు ఉంజల్‌సేవ నిర్వహించి.. గజవాహనంపై అధిష్ఠింపజేసి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ ధర్మకర్త సిద్ధేశ్వరరెడ్డి, ఉభయదారులు, టి.పుత్తూరు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం: టీడీపీ



మహిళలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

నగరి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు అన్నారు. నగరి మునిసిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది పాలనపై ప్రజల అభి ప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. నాయకులు గుణశేఖర్, జ్యోతినాయుడు, నాయుడు, ఎం.శ్రీనివాసులు, అశోక్‌గౌరి, మని, కోమల పాల్గొన్నారు.

'హానికర ప్లాస్టిక్‌పై పోరు'కు శ్రీకారం



హానికర ప్లాస్టిక్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నగరి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపల్ పరిధిలో 'హానికర ప్లాస్టిక్‌పై పోరు'కు అధికారులు శ్రీకారం చుట్టారు. దీనికి పోలీసులు కూడా సహకారం అందించారు. డీఎస్పీ అజీజ్‌తోపాటు కమిషనర్ కృష్ణారెడ్డి శుక్రవారం పలు దుకాణాలను తనిఖీ చేశారు. 100 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని రూ.8వేల జరిమానా విధించారు. హానికర ప్లాస్టిక్‌తో తలెత్తే ఆరోగ్య సమస్యలను ప్రజలకు అవగాహన కల్పించారు. సీఐ విక్రమ్, రెవెన్యూ ఆఫీసర్ తారకరామ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, ఆర్ఐ ఇంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి: ఏఐటీయూసీ



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

చిత్తూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ.. నగరం, పట్టణాల విస్తీర్ణం పెరిగిందని, దానికి తగ్గట్లుగా సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ కార్మికులకు వర్తింపజేయాలని కోరారు. యూనియన్ నాయకులు గోపీనాథ్, బాలాజి, విజయగౌరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

విజయపురంలో టీడీపీ కరపత్రాల పంపిణీ



విజయపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కా ధనుంజయయాదవ్, నాయకులు కపిల్, శ్యామ్యువేల్, దండయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాటు ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేసి, కరపత్రాలు పంపిణీ చేశారు. మై టీడీపీ యాప్‌లో ప్రజలు తెలియజేసిన వివరాలను అప్‌లోడ్ చేశారు.

అక్కడ తాగుబోతుల అడ్డా!



కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయపు కాంప్లెక్స్ ఆవరణంలో మద్యం సీసాలు

వెదురుకుప్పం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయ కాంప్లెక్స్ ఆవరణ తాగుబోతులకు అడ్డాగా మారింది. అక్కడ పడిఉన్న మద్యం సీసాలే ఇందుకు నిదర్శనం. కార్యాలయ కాంప్లెక్స్ ఆవరణలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఎంపీడీవో కార్యాలయం పక్కనే మందు బాబులు తాగిన మద్యం బాటిళ్లు పడేస్తున్నారు. పర్యవేక్షణ లేకపోవడం వల్ల తాగుబోతుల ఆగడాలు శ్రుతి మించుతున్నాయని స్థానికులంటున్నారు.

బోయకొండలో శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు



ప్రత్యేక అలంకరణలో బోయకొండ గంగమ్మ

చౌడేపల్లె, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతి కరమైన రాహుకాలంలో పసుపు, కుంకుమ, గంధం, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ ఈవో ఏకాంబరం పర్యవేక్షించారు.

ఆక్రమణలతో కుంచించుకుపోతున్న బుడమాల చెరువు

గతంలో రైతులకు సాగునీరందించడంతో పాటు కొన్ని కాలనీల్లో భూగర్భ జలమట్టం పెరిగి తాగునీటికి ఇబ్బందుల్లేకుండా ఉపయోగపడిన బుడమాల చెరువు ప్రస్తుతం ఆక్రమణలతో కుంచించుకుపోతోంది. దానికితోడు నగరంలోని పాత భవనాల వ్యర్థాలను తోలడంతో పూడిపోతోంది. ముళ్లచెట్లు పెరగడంతో చిన్న కుంటలా కనిపిస్తోంది. పట్టించుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చెరువు ఆనవాలు కనిపించకుండా పోతోంది.

– చిత్తూరు అర్బన్, ఆంధ్రజ్యోతి





చెరువులో తోలిన వ్యర్థాలు

నగర శివారులోని సంతపేట-తిమ్మసముద్రం మధ్యలో 40 ఎకరాల విస్తీర్ణంలో బుడమాల చెరువు ఉంది. ఈ చెరువు చుట్టుపక్కల 20 ఏళ్లకు ముందు రైతులు వ్యవసాయం చేసుకునేవారు. చెరువు నిండితే సమీపంలోని బోరుబావుల్లో నీరు సమృద్ధిగా ఉండేది. దాంతో కూరగాయలు, ఆకుకూరలు, ఇతర పంటలు పండించుకునేవారు. ఆ తర్వాత చెరువు సమీపం వరకు కాలనీలు విస్తరించాయి. దాంతో స్థానికుల అభ్యర్థన మేరకు సంతపేట నుంచి తిమ్మసముద్రం వెళ్లే వారికోసం చెరువు కట్టపై సిమెంటు రోడ్డు వేశారు. దాంతో మెయిన్ రోడ్డులో వెళితే ట్రాఫిక్ ఉంటుందనే కారణంతో స్థానికులు సంతపేట మీదుగా తిమ్మసముద్రానికి వెళ్లేవారు. సిమెంటు రోడ్డును నాసిరకంగా వేయడంతోపాటు సరైన పర్యవేక్షణ లేక కట్టకు పగుళ్లు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కట్ట లీకేజీ కావడంతో కింది భాగంలో ఉన్న చవటపల్లె, ఇందిరానగర్, తిమ్మసముద్రం కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారు. చెరువు తెగితే సుమారు రెండు వేల ఇళ్ల వరకు మునిగిపోయే ప్రమాదం ఉందని వారం రోజులుగా భయంతో కాలం వెళ్లదీశారు.

చెరువును శుభ్రం చేస్తే.. తాగునీటి ఇబ్బందులుండవు



గతంలో చెరువు నిండితే ఎండిపోయేంత వరకు సాగుతో పాటు చుట్టుపక్కల కాలనీల్లో వేసుకున్న బోర్లలో నీరు ఉండేది. తాగునీటి ఇబ్బందులు ఉండేవి కావు. ఇటీవల చెరువు కాలువలు పూడిపోవడం, వర్షపు నీరు సక్రమంగా రాకపోవడం, వచ్చిన కొద్దిపాటి నీరు లీకేజీ కావడంతో తాగునీటికి కూడా ఇబ్బందిగా ఉంది. చెరువులో ముళ్లచెట్లను తొలగించాలి.

– గోపి, స్థానికుడు

తరచూ ప్రమాదాలు



చెరువుకట్టపై వేసిన సిమెంటు రోడ్డుపైనే చాలా గ్రామాలకు వెళుతున్నాం. కట్టకు ఇరువైపులా ముళ్లచెట్లు పెరిగిపోవడంతో ద్విచక్ర వాహనాల్లో వెళ్లాలన్నా భయంగా ఉంటుంది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

– రాజేంద్ర, స్థానికుడు



చెరువు కట్టపై ఏర్పడిన పగుళ్లు

స్థలం మాదంటే.. మాదంటున్న ఇరు శాఖలు

- ముద్దురామాపురంలో అటవీ, రెవెన్యూ శాఖల సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కుమార్ తదితరులు

యాదమరి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): యాదమరి మండలంలోని సిద్ధారెడ్డిపల్లె పంచాయతీ ముద్దురామాపురంలో జనావాసాలు, వ్యవసాయ భూములు, ప్రభుత్వ కార్యాలయాలున్న స్థలం తమదంటే తమదని.. అటవీ, రెవెన్యూశాఖల అధికారులు చెబుతున్న వింత పరిస్థితి. ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులతో కలిసి శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు జనసేన మండల అధ్యక్షుడు కుమార్ వినతిపత్రం అందజేశారు. 60-70 ఏళ్ల నుంచి రెవెన్యూ సర్వే నెంబరు 135లో దాదాపు 105 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ పాఠశాల, విద్యుత్ ఉపకేంద్రం, ఆరోగ్య ఉపకేంద్రం, ఇళ్లు ఉన్నాయన్నారు. ఇళ్లున్నవారికి గతంలోనే ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, ఇటీవలకాలంలో వ్యవసాయ భూములు, జనావాసాలు అటవీశాఖకు సంబంధించిన స్థలమని, ఈ ప్రాంతంలో ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకూడదని ఆక్షేపించిందని చెప్పారు. స్పందించిన కలెక్టర్ ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా అసిస్టెంట్ కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. నాయకులు వెంకటేష్, మహేష్, ప్రభాకర్, గ్రామస్తులు ఇమ్మానువేల్, సెల్వరాజ్, దాము, శరవణ తదితరులు పాల్గొన్నారు.

జనాభా దినోత్సవంపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చిత్తూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ జనాభా దినోత్సవంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ డీఎంహెచ్‌వో వెంకటప్రసాద్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా, ప్రభుత్వ ఆస్పత్రి నుంచి గాంధీ విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడేళ్ల సమయం అవసరమన్నారు. వైద్యులు అనిల్‌కుమార్, గిరి, అనుషా, ఎస్‌వో జార్జి, డెమో జయరాముడు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లీ కంకర రోడ్డులో ప్రయాణించాలి?




కంకరకే పరిమితమైన బీరకుప్పం రోడ్డు

నగరి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నగరి మండల పరిధిలోని బీరకుప్పం గ్రామానికి వెళ్లే దారి నాలుగేళ్లుగా కంకర రోడ్డుకే పరిమితమై ఉంది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారులకు నరకయాతనే. తారురోడ్డు మంజూరై టెండరు వేశారు. టెండరులో పని దక్కించుకున్న కాంట్రాక్టరు కంకర తోలి వదిలేశారు. ఆ రోడ్డుపై ప్రయాణించినవారు పలు సార్లు పడి గాయాలకు గురయ్యారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తారురోడ్డు వేయాలని బీరకుప్పం వాసులు కోరుతున్నారు. ఈ మార్గంలో మూడు గ్రామాల ప్రజలు వెళ్లాల్సి వుంది.

మహిళ కడుపులో కణితి తొలగింపు

పుంగనూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు పుంగనూరు ప్రభుత్వాస్పత్రిలో వైద్యాధికారి డాక్టర్ హరిగోపాల్, డాక్టర్ రామాంజునేయలు నాయక్ పరీక్షలు చేసి కణితిని తొలగించారు. శుక్రవారం గంగవరం మండల కేంద్రం డ్రైవర్‌కాలనీకి చెందిన చంద్రశేఖర్ భార్య ఎం.లోకేశ్వరి (40) గత కొంతకాలం కడుపు నొప్పితో బాధపడుతోంది. పుంగనూరు ప్రభుత్వాస్పత్రిలో పరీక్షలు చేయగా 2 కిలోల కణితిని గుర్తించి తొలగించినట్లు వైద్యులు తెలిపారు.

వినడం అలవర్చుకుంటే జీవితం సుఖమయం



రాధామనోహర్ దాస్

చిత్తూరు కల్చరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రతి వ్యక్తీ వినడం అలవర్చుకుంటే జీవితం సుఖమయం అవుతుందని అభయ్ హిందూ సేన వ్యవస్థాపకుడు రాధామనోహర్ దాస్ అన్నారు. నాగయ్య కళాక్షేత్రంలో శుక్రవారం ఆయన కేవలామృతం ప్రవచన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, ఉపన్యసించారు. సమాజంలో సాంకేతిక మాధ్యమాలు పెరిగిపోవడంతో వినడం కరువై.. పలు అనర్థాలు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే ప్రస్తుతం గురుశిష్యుల సంబంధం చూస్తే సమాజం భయ పడుతుందన్నారు. సృష్టిలో రాధగోవిందుల ప్రణయకావ్యంలో సామాజిక, సాంఘిక మనోవికాస విజ్ఞానం గ్రహిస్తే జన్మ సార్థకమవుతుందన్నారు. చిత్తూరు నారాయణి సేవాసమితి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీవరకు రోజూ సాయంత్రం ఆరు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పీఆర్వో కళ్యాణ చక్రవర్తి తెలిపారు.

అబ్బుగుండుకు దారి ఏర్పాటు చేయండి



అధ్వానంగా ఉన్న అబ్బుగుండు రోడ్డు

ఐరాల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అబ్బుగుండుకు దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామం అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వలన తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌కు వినతిపత్రం ఇవ్వగా ఆయన స్పందించి.. అధికారులకు సూచనలిచ్చినా పట్టించుకోలేదని వాపోతున్నారు. ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆస్పత్రికి వెళ్లే పరిస్థితి కూడా లేదని చెప్పారు. గ్రామంలో మురుగు నీటి కాలువలు లేక జనం అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి తమ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

కుప్పం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు అండగా ఉంటుందని ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం అన్నారు. స్థానిక మండల సచివాలయంలో శుక్రవారం ఉద్యానశాఖ జిల్లా అధికారి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మామిడి రైతుల సమావేశంలో పీఎస్ఎం ప్రసంగించారు. జిల్లాలో తోతాపురి రకం మామిడికి ఉన్న ధరల అనిశ్చితి దృష్టిలో ఉంచుకున్న సీఎం చంద్రబాబు కిలోకు రూ.4 వంతున మద్దతు ధరతోపాటు మొత్తం రూ.8 ధర నిర్ణయించారని గుర్తుచేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుప్పం ఉద్యానశాఖ ఏడీ పల్లవి పాల్గొన్నారు.

ఈ ట్రాఫిక్ కష్టాలు తీరేదెప్పుడో..?

నగరి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీ పరిధిలోని ఏకాంబరకుప్పం రైల్వేగేట్ వద్ద దశాబ్దాల కాలంగా వాహన చోదకులకు కష్టాలు తప్పడం లేదు. ఉదయం 8 నుంచి 9 గంటలు, సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్యలో రైల్వేగేట్ కారణంగా సుమారు గంటకుపైగా ట్రాఫిక్ సమస్యతో నానా అవస్థలు పడుతున్నారు. ఇదిగో అండర్ బ్రిడ్జి నిర్మాణం.. అదిగో ప్రారంభిస్తారు అనడం తప్ప ఇప్పటి వరకు నిర్మాణం దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు శూన్యం. ఈ రైల్వేగేట్ వద్ద ఇరుకైన రోడ్డు ఉండటమేగాక తరచూ గేట్ వేస్తుండటం, ఒక్కోసారి ఎక్కువ సమయం మూసి ఉండటంతో ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. దీనికితోడు భారీ వాహనాలు ఈమార్గంలో వస్తుండటం కూడా ట్రాఫిక్ సమస్యకు మరో కారణమని స్థానికులు చెబుతున్నారు. ఉదయం 8నుంచి 9 గంటల వరకు విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే సమయం కావడంతో భారీ వాహనాలను ఆ సమయంలో ఆపగలిగితే ట్రాఫిక్‌ను నియంత్రించవచ్చని పలువురు పేర్కొంటున్నారు. పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఏకాంబరకుప్పం రైల్వేగేట్ వద్ద ట్రాఫిక్ రద్దీ



సంక్షిప్తంగా..

21న చలో విజయవాడ

చిత్తూరు రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జేఎల్ఎం గ్రేడ్-2 సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు సంఘ జిల్లా నాయకుడు విజయ సారథి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎస్ఈని కలిసి వినతిపత్రం ఇచ్చారు.

నేడు బృందావన్‌లో గణిత ఫోరం సదస్సు

చిత్తూరు సెంట్రల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఏపీ గణిత ఫోరం ఉమ్మడి చిత్తూరు జిల్లా సదస్సు శనివారం స్థానిక బృందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించనున్నట్లు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరుణశివ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే గణిత ఉపాధ్యాయులకు ఉదయం హ్యాండ్ బుక్స్‌పై శిక్షణ కార్యక్రమం ఉంటుందని, మధ్యాహ్నం గణితంపై విద్యార్థులతో అవధానం ఉంటుందన్నారు. గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

విద్యాసామగ్రి వితరణ



పెనుమూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పులికల్లు పంచాయతీ చెర్లోపల్లె ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ గోపాల్‌నాయుడు నోటుపుస్తకాలు, పెన్నులు, పలక ఇతర విద్యాసామగ్రిని వితరణ చేశారు. తాను చదువుకున్న పాఠశాలకు ఏటా తోచిన సాయం చేస్తానని తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, ఎంఈవో భాస్కర్‌నాయుడు, ఉపాధ్యాయుడు ధనంజయరెడ్డి, నరసింహులునాయుడు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా యశోదారెడ్డి

పెనుమూరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా వైసీపీ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శిగా పెనుమూరు మండలం శాతంబాకం ఎంపీటీసీ యశోదారెడ్డి నియమితులయ్యారు.

'కార్పెంటర్ల అభివృద్ధికి సహకరిస్తా'



చిత్తూరు సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కార్పెంటర్ల అభివృద్ధికి సహకరిస్తానని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు అన్నారు. నూతనంగా ఎన్నికైన విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సీకే బాబు, లావణ్య దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను తెలియజేయగా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని వారు చెప్పారు.

'తాగునీటి సమస్య పరిష్కరించాలి'

పలమనేరు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కళాశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలమనేరు సమీపంలోని బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఎస్.శేషాద్రి ఎదుట వాపోయారు. శుక్రవారం కళాశాలలోని సౌకర్యాలను ఆయన ఆరా తీశారు. తాగునీటి సమస్యను కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.